తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలి

మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ మయాంక్ మిట్టల్

ఊట్కూర్ , మే 17 : తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్‌యార్డ్‌కు తరలించాలని అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాపురం, చిన్నపొర్ల గ్రామపంచాయతీ పరిధిలో వన నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లను తనిఖీ చేశారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఎంపీవో రాజు, పీఆర్ ఏఈ జగత్‌చంద్ర పాల్గొన్నారు.

ఈవీఎంల వద్ద పటిష్ట భద్రత

- స్ట్రాంగ్‌రూంలను తనిఖీ చేసిన ఎస్పీ

బందోబస్తునుప రిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 17 : పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, నిఘా పకడ్బందీగా ఉండాలని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ కళాశాలలో భద్రపరిచిన ఈవీఎం స్ట్రాంగ్ రూంను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండేందుకు మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి ఉన్నారు.

రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలి

- జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్

మరికల్, మే 17 : ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసే ఎరువులు, విత్తనాలకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మరికల్ రైతువేదికలో మరికల్, ధన్వాడ మండలాల్లోని డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ ఆరంభమైన నేపథ్యంలో ఎరువులు, విత్తనాలకు సంబంధించి స్టాక్ వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే ధరల పట్టికను ప్రదర్శించాలని చెప్పారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీజీ-3 విత్తనాలు అమ్మరాదని తెలిపారు.

ఆర్ఎన్ఆర్‌క్వింటా రూ.2,459

జడ్చర్ల, మే 17 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం క్వింటా రూ.2,459 ధర పలికింది. 2,454క్వింటాళ్లు అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.2,459, కనిష్ఠంగా రూ.1,900, మధ్యస్తంగా రూ.2,159 పలికింది. 39క్వింటాళ్ల ఆముదాలు అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.5,538, మొక్కజొన్న 755క్వింటాళ్లు రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.2,275ధర పలికింది. 16 క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా, రూ.3,200 ధర పలికినట్లు తెలిపారు.

కురిసిన వర్షం.. రైతన్న హర్షం

ఊట్కూర్, మే 17 : పేట జిల్లా వ్యాప్తంగా శుక్రవా రం తెల్లవారుజామున కురిసిన మోస్తరు వర్షంతో రైతు లు హర్షం వ్యక్తం చేశారు. వర్షం కురువడంతో పొలం పనుల్లో అన్నదాతలు బిజీబిజీగా ఉన్నారు. విత్తనాలు విత్తేందుకు దుక్కులు దున్నడం, పొలాలను చదును చేయడం పనులకు శ్రీకారం చుట్టారు. 3గంటలపాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో మక్తల్, ఊట్కూ ర్, మాగనూర్ పట్టణ కేంద్రాలతో పాటు పలు గ్రామా ల్లో నీళ్లుపారాయి.

మండలాల వారీగా వర్షపాతం..

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 267 మి.మీ. వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మాగనూర్ మండలం లో 61.2మి.మీ., కృష్ణ 48 మి.మీ., నర్వ 38.4 మి. మీ., ఊట్కూర్ 33.2 మి.మీ, మక్తల్ 28.2 మి. మీ., నారాయణపేట 16.8మి.మీ., మరికల్‌లో 15.6 మి.మీ., ధన్వాడలో 14.8 మి.మీ., దామర్‌గిద్ద 8.02 మి.మీ., మద్దూర్ 1.06 మి.మీ., కోస్గి 1.0 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Narayana S/o Shanthappa, age 31 years, Occ: Business, R/o H.No.1-26-1, Krishna Village, Krishna Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్నయెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No. 6-B admeasuring 150 Sq. Yrds., out of Sy.No.41/e/1 situated at Srinivasa Colony, Block B, Chandapur Village Shivara of Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** Plot No.3-B, **West:** 25 Ft. wide road, **North:** Plot No. 7-B, **South:** Plot No.5-B

MALLIKARJUN B.A. LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Veritas Sainik School, Shamirpet, Hyderabad - 502279, we are hiring Teachers, Vice Principal (PGT with VP Experience) Pre Primary (Mother Teacher) PRT : Telugu, Hindi, English, Science, Social, Computers, Dance, Music, Art & Craft Eligibility. NTT / Montessori / D.Ed / B.Ed / HPT / TPT; TET/CTET Qualified with CBSE Experience (Sainik School Experience salary at Industry best for appropriate candidate submit your CV: hrvsshyd@gmail.com, visit our website: www.veritassainikschool.com, Cell: 9281451379.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కొనుగోలులో జాప్యం చేయొద్దు

- ధాన్యం తడిస్తే చర్యలు తప్పవు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మిడ్జిల్ మండలం రాణిపేటలో ధాన్యాన్నిప రిశీలిస్తున్నకలె క్టర్ర వినాయక్

మిడ్జిల్/జడ్చర్ల, మే 17 : ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తే చర్యలు తప్పవని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం మిడ్జిల్ మండలంలోని రాణిపేటలో ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగో లు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హమాలీలు, కాంటాలను పెంచుకోవాలని చెప్పారు. టార్పాలిన్ కవర్లు, కన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాల పనులు పరిశీలన..

మండలంలోని వస్పులలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ రవినాయక్ పరిశీలించారు. పనుల్లో నిర్లక్ష్యం చేయడంపై ఎంపీడీవో గీతాంజలి, హెచ్ఎం వెంకటయ్యను హెచ్చరించారు. టాయిలెట్స్, ఎలక్ట్రిషియన్ పనులు సరిగా లేవని, పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాల ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలుంటే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా విద్యాధికారి రవీందర్, మండల వ్యవసాయాధికారి సిద్దార్థ తదితరులు ఉన్నారు.

జైలుస్థలం పరిశీలన

జడ్చర్ల మండలంలోని గంగాపూర్‌లో అమ్మ ఆదర్శ ఉన్నత పాఠశాలను శుక్రవారం కలెక్టర్ రవినాయక్ సందర్శించారు. పాఠశాలలో టాయిలెట్స్, విద్యుత్, కిచెన్‌షెడ్డు, వాటర్‌ట్యాంక్ ఇతర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని చిట్టబోయిన్‌పల్లి గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేయనున్న జిల్లా జైలు స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఈవో రవీందర్ ఉన్నారు.

గంగాపూర్ పాఠశాలలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్నడీ ఆర్‌వోర వికుమార్

మహబూబ్‌నగర్ అర్బన్/పాలమూరు, మే 17 : ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌వో రవికుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియెట్ అధికారి శ్రీధర్‌సుమన్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లాలో 21 పరీక్షా కేంద్రాల్లో 10,304 విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 6,585 మంది, రెండో సంవత్సరం 3,719 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30గంటల నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఆర్‌వో ఆదేశించారు. సమావేశంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- వీసీలో సీఎస్ శాంతికుమారి

మహబూబ్‌నగర్ అర్బన్, మే 17 : ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్‌మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలులేదన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులను పాఠశాలల ప్రారంభంనాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మే చివరి నాటికి ధరణి దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిని జూన్ 7వ తేదీ వరకు నిలిపివేయాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు.

రోబోటిక్ శస్త్రచికిత్సతో మెరుగైన వైద్యం

- ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సురేందర్‌రెడ్డి

రోబోటిక్‌స ర్జరీ విధానాన్నివివ రిస్తున్న డాక్టర్‌టి .సురేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 17 : అత్యవసర పరిస్థితుల్లో రోబోటిక్ సర్జరీ విధానం ద్వారా మహిళ ప్రాణాలను కాపాడినట్లు హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోదా హాస్పిటల్ సీనియర్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ టి.సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్‌లోని హిమాలయ రెస్టారెంట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోబోటిక్ సర్జరీ రంగంలో సాంకేతిక శస్త్రచికిత్స విధానాలను వెల్లడించారు. పాలమూరు జిల్లా వాసినైన తాను ఆమెరికాలో శిక్షణ తీసుకొని 15ఏండ్లుగా రోబోటిక్ సర్జరీలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన 45ఏండ్ల మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండగా, పరీక్షలు చేసి చూ డగా కడుపులో గడ్డ, మూత్రాశయంలో రాళ్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డాకింగ్ విధానాన్ని రెండు సార్లు మార్చాల్సి ఉండగా, మహిళకు ఒకే డాకింగ్‌తో సర్జరీని విజయవంతం చేసినట్లు వెల్లడించారు. సర్జరీ పూర్తయిన 24గంటలకే ఆమెను డీచార్జి చేశామని, ఆపరేషన్ పూర్తయ్యాక ఏమాత్రం నొప్పి లేదని సదరు మహిళ చెప్పినట్లు పేర్కొన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్స విధానాన్ని సమస్య ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాస రెడ్డి, చిగుళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలుపట్టివేత

మక్తల్ మండలం భూత్పూర్‌లో నకిలీ పత్తి విత్తనాలుప ట్టుకున్న వ్యవసాయఅధి కారిఏఎ స్ఐఎల్ల య్య

మక్తల్ టౌన్, మే 17 : నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు ఏఎస్సై ఎల్లయ్య తెలిపారు. మండలంలోని భూత్పూర్ గ్రామంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించగా, బోయ రాములు ఇంట్లో 40.780 కిలోలు, అదే గ్రామానికి చెందిన బోయ అంజప్ప ఇంట్లో 16.880 కిలోల పత్తి విత్తనాలు పట్టుబడ్డాయన్నారు. అనంతరం వ్యవసాయాధికారి మిథున్ చక్రవర్తి విత్తనాలు పరిశీలించి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

దివ్యాంగులుఆ ర్థికంగాఎ దగాలి

- జిల్లా సంక్షేమశాఖ అధికారి నర్సింహారావు

నారాయణపేట టౌన్, మే 17 : దివ్యాంగులు వ్యాపార రంగంలో రాణించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి నర్సింహారావు సూచించారు. శుక్రవారం పట్టణంలోని స్త్రీ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దివ్యాంగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా 4 లేదా 5 మంది గ్రూపుగా ఏర్పడి వ్యాపారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పలువురు దివ్యాంగులు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలిపేందుకు నెలలో ప్రత్యేకంగా ఒకరోజు కేటాయించేలా చూడాలని కోరారు. బస్సుల్లో దివ్యాంగులకు కేటాయించిన సీటులో వారు మాత్రమే కూర్చునేలా డిపో మేనేజర్‌తో చర్చించాలని తెలిపారు. సమాజంలో దివ్యాంగులపై జరుగుతున్న దాడులకు పోలీసులు వెంటనే స్పందించేలా చేయాలని కోరారు. అనంతరం ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను కలిసి 2016 దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకాన్ని అందజేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు సర్క్యూలర్ పంపించి దివ్యాంగులకు అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి సా యి, సంఘం నాయకులు శ్రీనివాస్, కాశప్ప, అజీజ్ ఖాన్, రాధమ్మ, చంద్రశేఖర్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భూత్పూర్, మే 17: మండలంలోని మద్దిగట్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఇంట్లో రెండు రోజులుగా చండీహోమం నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తులఇ లవేల్పు వీరభద్రస్వామి

నవాబ్‌పేట, మే 17: మండలంలోకి లోకిరేవు వీ రభద్రస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానుండడంతో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాట్లు పూర్తిచేశారు. 18 నుంచి 20వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు లింగయ్యస్వామి తెలిపారు.

ఉపాధి కల్పనకు ప్రత్యేక శిక్షణ

పాలమూరు, మే 17 : విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు టీఎంఐ సంస్థ ప్రతినిధి నరేంద్రనాథ్‌తో ఒప్పందం కుదురినట్లు ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కామర్స్ వేదికగా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కోర్సును ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాలమూరు, మే 17 : పట్టణంలో శనివారం పంచముఖీ కాలనీలో 11 కేవీ లైన్ ఫీడర్ నిర్వహణ మరమ్మతు పనుల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సంబంధిత అధికారులు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ, పద్మావతి కాలనీ, శ్రీకృష్ణ టెంపుల్, కాళికాంబ గుడి, పాల్కొండ రోడ్డు, మర్లు, హౌజింగ్‌బోర్డు, పిస్తాహౌజ్ బైపాస్ ప్రాంతాల్లో ఉదయం 7నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, మే 17 : పట్టణంలో 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం పట్టణంలో ఉదయం 9నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహ్మద్ రఫీ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. యాద్గీర్ రోడ్ ఫీడర్ కింద ఉన్న సత్యనారాయణ టెంపుల్ రోడ్ , పగడిమారి రోడ్, డంపింగ్ యార్డు, యాద్గీర్ రోడ్డు, ప్రతిభ కాలేజ్ బ్యాక్ సైడ్, శాతవాహన కాలనీ, ఎస్సీ కాలనీ, పళ్ల మనుమాన్ టెంపుల్ ఏరియా, గురుకుల స్కూల్ రోడ్, ఎక్లాస్‌పూర్ రోడ్, యాద్గీర్ రోడ్, ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

దుండగులను అరెస్టు చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, మే 17 : అడ్డకుల మండలం బలీద్‌పల్లికి చెందిన బీసీ యువకుడు శ్రీకాంత్ యాదవ్‌ను గత నెల 26న మహబూబ్‌నగర్ మండలం బండమీదిపల్లి వద్ద వైన్‌షాప్ నిర్వాహకులు దాడి చేసి చంపారని, వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. విచారణ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

పాఠశాలల్లో పనుల పరిశీలన

కొత్తమొల్గరలో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ శివేంద్రకుమార్

భూత్పూర్, మే 17: మండలంలోని కొత్తమొల్గర, పాతమొల్గర పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర కుమార్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 26వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంపీవో శ్రీదేవి, ఏఈ పీఆర్ స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల కళాశాల స్పాట్ కౌన్సెలింగ్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 17 : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో అన్ని గ్రూపులకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ప్రాంతీయ సమన్వయాధికారి నాగార్జున్‌రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గిరిజన విద్యార్థులకు ఎక్కువ సీట్లు, ఇతరులకు పరిమిత సీట్లు ఉన్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ రిజియన్ పరిధిలోని తెలంగాణ గిరిజన గురుకుల జూనియర్ కళాశాల (బాలిక ల)మహబూబ్‌నగర్, జడ్చర్ల, అచ్చంపేట, కల్వకుర్తి, వనపర్తి, కేటీదొడ్డి, జోగుళాంబ గద్వాల, కొండాపూర్, పెద్దమందడి, మన్ననూర్ కళాశాలల్లో మిగిలిన సీట్లకు అడ్మిషన్లు ఉన్నాయని, ఈనెల 23వ తేదీన బాలురకు, 25న బాలికలకు మహబూబ్‌నగర్ గిరిజన గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 8333925369, 9441161156 సంప్రదించాలన్నారు.

నేటి నుంచి సందరం క్యాంప్ స్లాట్ బుకింగ్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 17 : మహబూబ్‌నగర్ జిల్లాలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ నూతన, రెన్యూవల్ పొందేందుకు శనివారం నుంచి మీసేవా కేంద్రంలో సదరం స్లాట్ బుక్ చేసుకోవాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సోమ వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 29వరకు మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో నిర్వహిస్తారన్నారు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు రశీదుతోపాటు ఆధార్‌కార్డు, దవాఖాన రిపోర్టులు, సందరం క్యాంపు సంబంధిత సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.

పైవేట్ క్లినిక్ మూసివేత

భూత్పూర్‌లో ప్రైవేట్ క్లినిక్‌ను సీజ్ చేస్తున్నఅధి కారులు

భూత్పూర్, మే 17: మున్సిపాలిటీ కేంద్రం భూత్పూర్‌లో శుక్రవారం మాస్ మీడియా అధికారి తిరుపతిరావు ప్రైవేట్ క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు చేశారు. సంతోష్ క్లినిక్‌లో నాలుగు బెడ్లపై పేషెంట్లకు సెలైన్ బాటిల్ పెట్టడం కనిపించింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్లినిక్‌ను సీజ్ చేశారు. అలాగే మరో ఆర్ఎంపీ తన పేరుకు ముందు డాక్టర్ అని బోర్డు పెట్టుకోవడంతో నోటీసులు జారీ చేశారు. గ్రామాల్లో అర్హతకు మించి వైద్యంచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయూబ్‌ఖాన్, హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్ట ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి

కుంటకట్టను తొలగిస్తున్న దృశ్యం

రాజాపూర్, మే 17 : మండలంలోని మల్లెపల్లి శివారులో కుంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ శివారు సర్వేనెంబర్ 17లో ఉన్న మోత్కులకుంట కట్టను గ్రామానికి చెందిన కొందరు అక్రమార్కులు జేసీబీతో మొర్రం కోసం ధ్వంసం చేస్తున్నరని తెలిపారు. కుంటకట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, మత్స్యకార సంఘం నాయకులు కోరారు.

టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీలు

దేవరకద్ర, మే 17: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో శుక్రవారం మండల వ్యవసాయాధికారి రాజేంద్రాగర్వాల్ తనిఖీలు చేశారు. వర్షాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు, కాలంచెల్లిన విత్తనాలు విక్రయించవద్దన్నారు. ప్రతి దుకాణాదారుడు స్టాక్ రిజిస్టర్‌ను ఉపయోగించాలన్నారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.

పీయూకి బెంచీల వితరణ

సిమెంట్‌బెం చీలనువిత రణచేస్తున్న యూనియన్‌బా ్యంక్‌అధి కారులు

పాలమూరు, మే 17 : పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్‌కు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం 15 సిమెంట్ బెంచీలను రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ మాట్లాడుతూ సేవాభావంతో విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్